ప్రజాశక్తి
ఆదివారం 12 ఫిబ్రవరి 2023 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

దుర్గగుడిలో కోల్డ్‌వార్

- దేవాదాయ శాఖ మంత్రి, మాజీ మంత్రి మధ్య ఆధిపత్య పోరు
- కాటేజీ కార్యాలయం ఏర్పాటులో విభేదాలు
- వెలంపల్లికి కార్యాలయాన్ని నిరాకరించిన మంత్రి కొట్టు
- స్థానికతను అడ్డం పెట్టుకొని చక్రం తిప్పుతున్నారని అసహనం
- పార్టీ పెద్దలకు ఫిర్యాదు




ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత ఆ స్థాయి ప్రాముఖ్యత కలిగిన విజయవాడ కనకదుర్గ దేవాలయంలో అధికారపక్ష నేతల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరు హాట్‌టాపిక్‌గా మారింది. దుర్గగుడి పాలనాపరమైన కార్యకలాపాలపై దేవాదాయ శాఖ మంత్రికి, మాజీ మంత్రికి విభేదాలు తీవ్ర స్థాయికి చేరుకున్నట్లు తెలిసింది. ఇరుదురి ఆధిపత్య పోరులో దుర్గగుడి కార్యనిర్వాహణాధికారి (ఒఇ)తోపాటు ఇతర అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది నలిగిపోతున్నట్లు చర్చ సాగుతోంది. ఈవిభేదాల నేపథ్యంలోనే ఇఒ భ్రమరాంబ సెలవుపై వెళ్లారనే ప్రచారం కూడా జరుగుతోంది. ప్రస్తుతం దేవాదాయ శాఖకు కొట్టు సత్యనారాయణ మంత్రిగా ఉన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు ఇదే శాఖకు గతంలో మంత్రిగా వ్యహరించారు. వెలంపల్లి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. దుర్గగుడి కూడా ఇదే నియోజకవర్గం పరిధిలోనే ఉంది. ప్రస్తుత మంత్రి స్థానికేతరుడు కావడం, దేవాదాయ శాఖకు గతంలో మంత్రిగా వ్యవహరించడంతోపాటు స్థానిక ఎంఎల్‌ఎగా ఉండడంతో వెలంపల్లి దుర్గగుడి అధికారులపై మంచి పట్టు సాధించారు. దీనికితోడు సిఎంఒలో తనకున్న పలుకుబడిని ఉయోగించుకుని దేవాలయం కార్యకలాపాలన్నీ తన కనుసన్నుల్లో జరిగేవిధంగా చక్రం తిప్పుతున్నారని తెలిసింది. అధికారిక కార్యక్రమాలతోపాటు విధానపరమైన నిర్ణయాల్లోనూ ఆయన ప్రాతే ఎక్కువుగా ఉంటోందని సమాచారం. ప్రతి విషయానికీ మాజీ మంత్రినే సంప్రదిస్తుండటంతో ప్రస్తుత మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రమేయం నామమాత్రంగానే మారిందని ఆయన అనుయాయులు గుర్రుగా ఉన్నట్లు సమాచారం. దీనికి మూలం కాటేజీలో కార్యాలయాల గొడవేనని తెలిసింది. మంత్రి కొట్టు సత్యనారాయణ దుర్గగుడికి చెందిన కాటేజీలో తన క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇదే కాటేజీలో వెలంపల్లి కూడా తన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని కార్యకలాపాలు సాగించారు. స్థానిక ఎంఎల్‌ఎ కావడంతో మంత్రి పదివి పోయిన తర్వాత కూడా తన కార్యాలయాన్ని ఇక్కడే కొనసాగించేందుకు పట్టుబడుతున్నారు. అయితే ఇందుకు మంత్రి కొట్టుతోసహా కొంత మంది అధికారులు నిరాకరించారు. దీంతో ఇరు నేతల మధ్య విభేదాలు నెలకొన్నాయి. అవి కాస్తా ఆధిపత్య పోరుకు దారితీసినట్లు తెలిసింది. అయితే మంత్రి కొట్టు ఫిర్యాదుతో ఈ పంచాయితీ కాస్తా అధికారపార్టీ పెద్దల వరకూ చేరినట్లు ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. అధికారిక కార్యకలాపాలు, విధానపరమైన నిర్ణయాల్లో తనను కాదని మాజీమంత్రి పెత్తనం పెరిగిపోతోందని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వైసిపి పెద్దల వద్ద మంత్రి కొట్టు వాపోయినట్లు సమాచారం. దీంతో ఆపార్టీ నాయకులు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిసింది. ఇదిలా ఉంటే ఇటీవల ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఎ సామినేని ఉదయభానుకు, వెలంపల్లికి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇలా వరుసగా వివాదాస్పదంగా మారుతున్న వెలంపల్లి వ్యవహారంపై ఆపార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని ఆ పార్టీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది.

నేడు త్రిపుర సంఘీభావ సభ

పాల్గొననున్న ఎం.ఎ.బేబి, బి.వి.రాఘవులు






ప్రజాశక్తి - విజయవాడ : 'త్రిపుర అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరపాలి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి' నినాదంలో ఈనెల 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు విజయవాడ రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో త్రిపుర సంఘీభావ సభ జరుగుతుంది. ఈ సభలో వక్తలుగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.ఎ.బేబి, బి.వి.రాఘవులు పాల్గొంటారు.

విమానాశ్రయంలో

రాకేష్ తిఖాయత్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి - గన్నవరం

విజయవాడలో జరిగే రైతు సదస్సులో పాల్గొనేందుకు శనివారం కిసాన్ సంయుక్త మోర్చా జాతీయ నాయకులు రాకేష్ తిఖాయిత రజవీర్ సింగ్ ఢిల్లీ నుండి గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. ఆయనకు విమానాశ్రయంలో పలువురు ఘన స్వాగతం పలికారు. ఆల్ ఇండియా కిసాన్ సభ అధ్యక్షులు రావుల వెంకయ్య, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఉమామహేశ్వరరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలకష్ణారావు, ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నరేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమ వరప్రసాద్, కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, అమరావతి ఐక్యకార్యాచరణ సమితి నాయకులు పి.సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయరావు, రేమల్లి రాజేష్, చాగంటిపాటి వెంకటేశ్వరవు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నరహరి శెట్టి నరసింహారావు, వింత సంజీవ రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.



గన్నవరం విమానాశ్రయంలో రాకేష్ తిఖాయితకు స్వాగతం పలుకుతున్న నేతలు



చివరి రోజున మేరీమాత ఉత్సవాలకు హాజరైన జనం

వార్త,చిత్రాలు 4వ పేజీలో

ఘనంగా ముగిసిన మేరీమాత ఉత్సవాలు

టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి బ్రాహ్మణి?



ప్రజాశక్తి - విజయవాడ : టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థిగా ఈసారి ఆపార్టీ అధినేత చంద్రబాబు కోడలు నారా బ్రాహ్మణి పోటీ చేస్తారనే చర్చ జరుగుతోంది. ఇప్పటి వరకూ ప్రస్తుత ఎంపి కేశినేని నాని సోదరుడైన కేశినేని చిన్ని పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. అంతేగాక పార్టీ అధినేతపై తీవ్ర అసంతృప్తితో ఉంటూ సమయంలో వచ్చినప్పుడల్లా పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేస్తూ పార్టీ అధినేతలను ఇరుకునపెడుతున్న ఎంపి కేశినేని నాని కూడా పోటీ చేసే అవకాశం లేకపోలేదనే ఆపార్టీకి చెందిన ద్వితీయశ్రేణి నేతలు భావిస్తున్నారు. సోదరుల మధ్యే ఎంపి సీటు విషయమే సఖ్యత లేకపోవడం, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల్లో నేపథ్యంలో రాజధాని కేంద్రంగా ఉన్న విజయవాడ ఎంపి సీటును ఈసారీ ఎలాగైనా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలనే ఆలోచనతో బ్రాహ్మణిని రంగంలోకి దింపుతున్నట్లు చర్చ జరుగుతోంది. విజయవాడ పార్లమెంట్‌తో పాటు దాని పరిధిలో ఉన్న అసెంబ్లీ స్థానాల్లోనూ విజయం సాధించాలన్నా ఆమెతో పోటీ చేయిస్తే ఎలా ఉంటుందనే చర్చ సాగుతున్నట్లు తెలిసింది. అయితే విజయవాడ ఎంపి సీటు ఆశించి నియోజకవర్గ పరిధిలో మొబైల్ అన్న క్యాంటీన్లు ప్రారంభించి పెద్దఎత్తన అన్నదానాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పెద్దఎత్తున డబ్బులు ఖర్చు చేస్తున్న కేశినేని చిన్నిని బుజ్జగించి భవిష్యత్తులో ఆయనకు ఏదో ఒక పదవి ఇవ్వొచ్చనే చర్చ సాగుతోంది. కేశినేని నానిని కూడాఅన్ని రకాలుగా సహకరించాలని కోరుతూనే ఏదో ఒక అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయించే అవకాశం ఉందనే చర్చ ఆపార్టీశ్రేణుల్లో నడుస్తోంది. ఏదిఏమైనా విజయవాడ పార్లమెంట్ బరిలో టిడిపి తరుపున ఎవరిని నిలబెడతారనే చర్చ జరుగుతున్న క్రమంలో అనూహ్యంగా నారా బ్రాహ్మణి పేరు తెరపైకి రావడం గమనార్హం.

అమ్రితసాయి విద్యార్థుల వినూత్న ఆవిష్కరణ

- సౌరశక్తితో నడిచే వాహనం తయారీ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ బ్రాంచ్ విద్యార్థులు సౌర శక్తి తో నడిచే వాహనాన్ని తయారు చేసారని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె రామ్మోహన రావు తెలిపారు.బి.టెక్ ఈఈఈ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఒక కొత్త ఆవిష్కరణ కు రూపుదిద్దారు. ఫైనల్ ఇయర్ ప్రాజెక్ట్ వర్క్ లో భాగంగా ఈఈఈ విభాగాధిపతులు సీ హెచ్ వీరయ్య మరియు టి. సుహాసిని వారి సలహాలతో, ఫైనల్ ఇయర్ విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యం తో సౌర శక్తి తో నడిచే వాహనాన్ని తయారు చేసారన్నారు.. ప్రస్తుతం ఆటోమొబైల్ రంగం లో అందుబాటులో ఉన్న వెహికల్స్ తో పోల్చుకుంటే , తక్కువ ఖర్చు తో(కేవలం అరవై ఐదువేల రూపాయలతో), ఇంధన అవసరం లేకుండా , కాలుష్య సమస్య లేకుండా పర్యావరణానికి అనుకూలంగా విద్యార్థులు ఈ వాహనాన్ని తీర్చిదిద్దా లన్నారు. ఈ హైబ్రిడ్ వాహనాన్ని సౌర శక్తి తో పాటు, విద్యుత్ శక్తి ద్వారా కూడా నడపవచ్చన్నారు. ఒకసారి ఛార్జింగ్ చేయడం ద్వారా 120 కిలోమీటర్ల దూరం ప్రయాణం సాగించవచ్చని, తక్కువ శక్తి ని వినియోగించుకోవటం తో పాటు ఎక్కువ శక్తి సామర్థ్యాలు కలిగిఉంటాయన్నారు. 200 కంపెనీ ల బరువు కల ఈ వాహనాన్ని 600 కేజీల లోడ్ లాగే విధం గా , ఒకేసారి 6 గురు ప్రయాణం చేసేలా డిజైన్ చేసారన్నారు. పట్టుదల ఉంటే అద్భుతాలు చేయవచ్చని, ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యం తో సమాజానికి



మరియు దేశానికీ ఉపయోగ పడేలా నూతన ఆవిష్కరణ లపై దష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం శశిధర్,, అకాడమిక్ డైరెక్టర్ పి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు



టాన్స్‌ఫార్మర్ల సమస్యను పరిశీలిస్తున్న కోటేశ్వరరావు తదితరులు

అడ్డుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగిస్తాం

- ట్రాన్స్‌కో ఎడి కోటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంనకు అడ్డుగా వున్న విద్యుత్ ట్రాన్‌ఫార్మర్లను తొలగించి వేరొక చోటకు మారుస్తామని ఎపీ ట్రాన్స్‌కో ఏడీ ఈ. కోటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ దేవస్థానంనకు మూడు ట్రాన్స్‌ఫార్మర్లు అడ్డుగా వున్నాయన్న విషయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు దష్టికి ఆలయ పాలకవర్గ ముఖ్యులు గతంలో తీసుకెళ్లారు. దీనిపై వెలంపల్లి స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించడంతో, శుక్రవారం సాయంత్రం ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఏడీ ఈ కోటేశ్వరరావు తన సిబ్బందితో వచ్చి పరిశీలించారు. ఈ విషయమై ఆలయ పాలకమండలి అధ్యక్షులు వంజరపు సూర్యారావు, కమిటీ మెంబర్ నమ్మి భాను ప్రకాష్‌లతో చర్చించి వారి సూచనలు పరిశీలించి, దేవాలయం అభివద్ధికి ఎటువంటి ఆటంకం లేకుండా వాటిని మారుస్తామని తెలియజేశారు.




దోమల నిర్మూలనకు వెంటనే చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటిని నివారించేందుకు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో అధికారలకు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నగర కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్ ఎస్ కె, పీరు సాహెబ్ లు మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్న సింగ్ నగర్ పాయకాపురం ప్రాంతంలో విపరీతంగా దోమల బెడద ఉందని, దోమ లార్వాదశలోనే గుడ్డును చంపేందుకు తగిన చర్యలు తీసుకోపోవటం వల్ల దోమల మరింత ఎక్కువుగా ఉంటున్నాయన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమణారావు, శ్రీనివాస్, పీరు సాహెబ్తో, పిఎస్ఎన్ .మూర్తి వి. మహేష్., లీలసాగర్ తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రిని కలిసిన ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనితను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని చిల్లకల్లు గ్రామంలో రోడ్డు విస్తరణలో భాగంగా చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ కొంతమేర పోనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ప్రభుత్వ స్థలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.



ఘనంగా ఎల్‌బిఆర్‌సి రజతోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం ఆ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, కేంద్ర రక్షణ మంత్రి సలహాదారు డాక్టర్ జి.సతీష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ టెక్నాలజీని అందిపుచ్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎల్బీఆర్‌సీఈ కళాశాల ద్వారా ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్‌సిహెచ్. ఈగవర్నమెంట్ ఆఫ్ ఏపీ.ఛైర్మన్ డాక్టర్ కె. హేమ చంద్రారెడ్డి, ఎల్బీఆర్‌సీఈ ఛైర్మన్ లక్కిరెడ్డి.ప్రసాద్ రెడ్డి, ఎల్‌బిఆర్‌సి ఈ.కో -ఫౌండర్ హానరీ ఛైర్మన్ లకిరెడ్డి.



జయప్రకాశ్ రెడ్డి, ఎల్బీ.ఆర్. సి.ట్రస్టీ.లకిరెడ్డి హనిమిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు, జి.శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కతి కార్యక్రమాలు పలువురిని రంజింపజేశాయి.

కేంద్ర బడ్జెట్‌పై నిరసన

ప్రజాశక్తి-వత్సవాయి : పేద మధ్య తరగతి ప్రజలపై పెనుభారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం బడపెట్టుబడి దారులకు కంపెనీలను కట్టబెడుతుందని సిఐటియు మండల కార్యదర్శి బి. రాము ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ మండల కేంద్రమైన వత్సవాలు గాంధీ పార్క్ సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బి రాము మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో కార్మికులకు అదుకునేలా, అనుకూలంగా లేకపోగా మరింత భారాలు వేసేలాగా ఉందన్నారు. వ్యవసాయం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ఆహార సరఫరా, ఎరువులకు సబ్సిడీ తగ్గించి వ్యవసాయన్నీ భారంగా



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

మార్చారని, పేద మధ్యతరగతి ప్రజలను కొట్టి బడా కార్పొరేటర్లకు దోచిపెట్టేలాగే బడ్జెట్ ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒకలాగా ప్రతిపక్ష రాష్ట్రాల్లో మరొక లాగా నిధులు కేటాయించిదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు రాయల దేవయ్య, ముఠా నాయకులు రాయల రాజు, జల్లా వెంకయ్య,కొలికపోగు, గోపి, లక్ష్మణ్, బాలు, మోహన్ రావు, సైదులు ,బాబు తదితరులు పాల్గొన్నారు

మోటారు సైకిళ్ల దొంగ అరెస్టు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : వాహనాలు దొంగిలించే దొంగను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 11 మోటారు సైకిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు జగ్గయ్యపేట ఎస్ఐ బీవీ రామారావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, మోపిదేవి, రొయ్యూరు, వివిధ ప్రాంతాల్లో మోటారు సైకిళ్ళు దొంగతనం చేసిన మోపిదేవి గ్రామానికి చెందిన పులి వెంకటేశ్వరరావును అరెస్టు చేసి అతని వద్ద నుండి 11 మోటారు సైకిళ్లలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ 10వ వార్డులో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చైర్ పర్సన్, కౌన్సిలర్లతో కలిసి నిర్వహించారు. ఎన్ఎస్పీ కాలనీ, సుందరయ్య కాలనీ లో ప్రతి ఇంటికెళ్లి వారికి ప్రభుత్వం మం జూరు చేసిన సంక్షేమ పథకాల బ్రోచర్ ను అందజేశారు. ఎఎంసి ఛైర్మన్ శీలం నాగనర్సి రెడ్డి, చైర్ పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైస్ ఛైర్మన్ విజయలక్ష్మి, కౌన్సిల్లర్లు తంగిరాల వెంకట రెడ్డి, కె.సుందరకు మార్, పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్, మూడు దుర్గారావు, ఇనపనూరి చిన్నారి, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల :** కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో శనివారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరును లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు.. సంక్షేమ పథకాల క్యాలెండర్ ను అందజేస్తూ - ప్రభుత్వ పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పథకాలు అందిస్తున్నామని, దాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు పనికిమాలిన మాటలతో బురద చల్లుతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి జోష్ణ, ఎంపీటీసీ కర్ల రాధిక రామకష్ణ, ఏఎంసీ మాజీ ఛైర్మన్ మార్తా రజని, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి -తిరువూరు : చెన్నై దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించే ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలు తిరువూరు సర్వోదయ ప్రాథమి కోన్నత పాఠశాలలో శనివారం ప్రారంభ మయ్యాయి. ప్రవేశికకు 14 మంది, వి శారద, ప్రవీణ పరీక్షలకు 23 మంది హా జరయ్యారని పరీక్షా కేంద్రం సూపరిం టెండెంట్ మూర్తి తెలిపారు. ప్రథమశ్రేణి హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ పర్యవేక్షించారు.

క్లాస్-4 ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా సువర్ణ రాజు

ప్రజాశక్తి-మైలవరం : పంచాయతీరాజ్ జెడ్పి 4 క్లాస్ ఉద్యోగుల యూనియన్ ఉమ్మడి కష్ణాజిల్లా అధ్యక్షులుగా చాట్ల.సువర్ణరాజుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నార. జిల్లా కార్యదర్శిగా పి.రవి కిరణ్ గౌరవ అధ్యక్షులుగా ఆర్. ఆంజనేయులు ఎన్నుకున్నారు.

740 కేసుల పరిష్కారం : జడ్జి

ప్రజాశక్తి-మైలవరం : జాతీయ లోకాదళత్‌లో భాగంగా శనివారం మైలవరం నిర్వహించిన కార్యక్రమంలో 740 కేసులు పరిష్కారమైనట్లు మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జడ్జి షేక్.షరీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ పడడానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, తదితర కేసులు రాజీ చేసుకోవడం ద్వారా ధనం, సమయం,ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముల్లంగి.రవికుమార్, సీనియర్ న్యాయవాదులు పి.వి.శేషగిరిరావు, వెంకట్రావు, వీ.టి.కిషోర్, ఏ.డి.ప్రసాద్, ఎం. శరత్ బాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- నందిగామ :** జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని నందిగామ 16వ కష్ణా జిల్లా న్యాయస్థానం జిల్లా జడ్జి ఎన్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం నందిగామ 16వ కష్ణాజిల్లా న్యాయస్థానం నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. నందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో నందిగామ సబ్ కోర్టు జడ్జి వి. లక్ష్మీరాజ్యం, నందిగామ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సి. రమణారెడ్డి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మహాలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు బొందలపాటి రామకష్ణ, మట్టా ప్రసాద్, గింజుపల్లి రమేష్, చిరుమామిళ్ళ శ్రీనివాసరావు, ఆజాద్ పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు ప్రసంగించారు.

బిసిలకు దుర్గగుడి ఛైర్మన్ పదవి ఇవ్వటం అభినందనీయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడి పాలక మండలి ఛైర్మన్‌గా రెండోసారి బలహీన వర్గాలకు కేటాయించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని బిసి అంతర్జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వి. రావు అభినందనలు తెలిపారు. స్థానిక చిట్టినగర్ కే.ఎల్. రావు నగర్ బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వి. రావు అధ్యక్షతన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు మరియు ట్రస్ట్ బోర్డు మెంబర్ బుద్ధ రాంబాబును శుక్రవారం ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఎన్.వి. రావు మాట్లాడుతూ బీసీలకు సముచితమైన స్థానం ఇచ్చిన వారే రాజ్యాధికారంలో ఉంటారని, తిరుమల దేవస్థానం నందు కూడా బీసీలకు వాటా ఇవ్వాలన్నారు. అనంతరం కర్నాటి రాంబాబు మాట్లాడుతూ ఒకప్పుడు నేను ఇదే స్కూల్లో ప్రైవేట్ కోసం మాస్టర్ దగ్గరికి వచ్చేవాడినని, తొలి సన్మానం కూడా వారి చేతుల మీదుగా జరగడం సంతోషదాయమన్నారు. ఈ కార్యక్రమనందు బీసీ నాయకులు బుద్ధ నాగేశ్వరరావు, బాయన శేఖర్ బాబు, నమ్మి అప్పారావు, బేవర్ నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ కునుకు రాజశేఖర్, ఆర్జా రామ్ కోటేశ్వరరావు, అవార్ బుల్లబ్బాయి, పద్మశాలి నాయకులు ప్రసాద్, మురిపాల దుర్గారావు, బలివాడి శివకుమార్ పట్నాయక్, జోగి నాగేశ్వరరావు, వేముల వెంకట్రావు, నాగోతి మాధవ్ పాల్గొన్నారు.



మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మహాశివరాత్రిని పురస్కరించుకుని ఈ నెల 18న యాత్రికుల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి జి.నాగేశ్వరరావు చెప్పారు. బందరు బస్టాండ్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో శనివారం పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. శివరాత్రికి జిల్లాలోని 5 డిపోల పరిధిలో పెద్దకళ్ళేపల్లి, ఐలూరు క్షేత్రాలు ప్రాముఖ్యంగా ఉన్నాయన్నారు. గతంలో ఎక్కువ రాబడి వచ్చిన రూట్లలో సర్వీస్ బస్సులు ఏర్పాటుకు ప్రణాళిక చేశామన్నారు. మచిలీపట్నం, అవనిగడ్డ, ఉయ్యూరు డిపోల నుండి గత సంవత్సరం 80 బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ సంవత్సరం 95 నుండి 100 బస్సులు ఆపరేట్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. మచిలీపట్నం నుండి పెద్దకళ్లేపల్లికి 15, అవనిగడ్డ నుండి చల్లపల్లి, మచిలీపట్నం మీదుగా పెద్దకళ్ళేపల్లికి 35, చల్లపల్లి నుండి 8 షటిల్ సర్వీస్ బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఐలూరుకు ఉయ్యూరు డిపో నుండి వీరంకిలాకు మీదుగా 15, మచిలీపట్నం నుండి పామర్రు మీదుగా 12, కూచిపూడి నుండి 8 బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రత్యేక బస్సుల్లో యాత్రికులు సాధారణ ఛార్జీలతో ప్రయాణించొచ్చునన్నారు. ఈ సమావేశంలో బందరు బస్సు డిపో మేనజర్ టి.పెద్దిరాజు, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీశైలం, అరుణాచలంకు ప్రత్యేక బస్సులు

స్వామి దర్శనం మరింత సులభతరమైందని జిల్లా ప్రజా రవాణా అధికారి జి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక బస్టాండ్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో శనివారం ఆయన మీడియాతో సమావేశం నిర్వహించారు. శ్రీశైలం, అరుణాచలం బస్సుల ఏర్పాటు ప్రచార పోస్టర్లను బందరు బస్ డిపో మేనేజర్ టి పెద్ది రాజుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులని మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో శ్రీశైలం వెళ్లే అన్ని ఎపిఎస్ ఆర్టీసీ బస్సు సర్వీసులకు ప్రయాణ టిక్కెట్లుతో పాటు శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ దర్శనం టిక్కెట్లు కూడా ముందుగానే బుక్ చేసుకునే అవకాశం కల్పించటం జరిగిందన్నారు. అదే కాదు ఏ పి ఆర్టీసి అధ్వర్యంలో అరుణాచలం యాత్రా సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రూ. 3 వేలు చార్జితో శ్రీకాళహస్తి, కానీబాకం, శ్రీపురం మీదుగా అరుణాచలం యాత్ర 3 రోజులు పాటు సాగుతుందన్నారు. మార్చ్ 5, ఏప్రిల్ 4, మే 3, జూన్ 2 వ తేదీలలో బస్సులు బయలు దేరుతాయని తెలిపారు. అరుణాచలం వెళ్ళే యాత్రికులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జి.నాగేశ్వరరావు తదితరులు

గన్నవరం : ఆర్టీసీ బస్సులలో శ్రీశైలంకు రిజర్వేషన్ చేసుకునే ప్రయాణీకులకు శ్రేష్టదర్శనం, అతి శ్రీఘ్రదర్శనం, సర్వదర్శనం టిక్కెట్లు కూడా పొందొచ్చునని ఆర్టీసీ డిపో మేనేజర్ శివాజీ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు టిక్కెట్ తీసుకొనేటప్పుడు ఆన్ లైన్ లో కాని ఎటిబి ఏజెంట్ల వద్ద కాని, బస్సు సీట్ రిజర్వేషన్ టిక్కెట్‌తోపాటు దర్శనం టిక్కెట్ కూడా రిజర్వేషన్ చేయించుకోవచ్చునని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 800 దర్శనం టిక్కెట్లు ఆర్టీసీ బస్సు ప్రయాణీకుల కొరకు కేటాయించామని వివరించారు..

ఇద్దరు విద్యార్థినులకు విద్యుత్‌షాక్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కృష్ణా యూనివర్శిటీలో విద్యను అభ్యసిస్తూ మచిలీపట్నం రాజుపేటలోని నూకల సురేష్ ఇంట్లో అద్దెకు ఉంటూ విద్యాబ్యాసం కొనసాగిస్తున్న పిడుగురాళ్ళ, కందుకూరుకు చెందిన పావని, మెర్సీలతలు విద్యుత్‌షాక్‌నకు గురయ్యారు. ఇంటి తాళం కోసం కిటికీ నుండి ఇనుప రాడ్డుతో మరొక కిటికీలో ఉన్న తాళం చెవిని తీసే ప్రయత్నంలో హై టెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలిసిన వెంటనే హాస్పిటల్‌కు తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. యూనివర్శిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.రామమోహన రావు, రిజిస్ట్రార్ ఎం.రామిరెడ్డి విద్యార్థులను పరామర్శించి వైద్యులను మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల వైద్య ఖర్చులకు యూనివరిశటీ తరపున సహాయం అందించటానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గాయపడిన విద్యార్థినులు త్వరలోనే కోలుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

గంజాయి విక్రేతల అరెస్టు

ప్రజాశక్తి-చల్లపల్లి

జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు అంతర్ జిల్లాల గంజాయి విక్రయాలపై చల్లపల్లి పోలీస్ ఉక్కు పాదం మోపినట్లు అవనిగడ్డ డిఎస్పి మహబూబ్ బాషా చెప్పారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అన్ని కాలేజీల్లోనూ విద్యార్థులకు మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను



మాట్లాడుతున్న డిఎస్‌పి


తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు గుంటూరు జిల్లా రేపల్లె నుంచి తెచ్చి గంజాయి అమ్ముతున్న దంపతులను పక్కా సమాచారంతో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చల్లపల్లి అవనిగడ్డ రోడ్డులోని ప్రభాకర రైస్ మిల్లు వద్ద గంజాయి అమ్ముతున్న దంపతులు ఆదిశేష వెంకటేశ్వరమ్మ తో పాటు కొనుగోలు చేస్తున్న చల్లపల్లి కి చెందిన కోట అనిల్ కుమార్, అజయ్ తో పాటు మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. రెండున్నర కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లు, రనూ.3000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తున్నా, మత్తు పదార్థాలు అమ్ముతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో అవనిగడ్డ సిఐ జి.శ్రీనివాస్, చల్లపల్లి ఎస్సై సిహెచ్ చినబాబు, ఏఎస్ఐ కె.లక్ష్మణ్ రాజు, కానిస్టేబుల్ పాల్గొన్నారు

మెగా ఉచిత వైద్య శిబిరం

గుడివాడ : లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి, గుడివాడ వారి అధ్వర్యంలో టెలిఫోన్ నగర్‌లోని సాయిబాబా దేవాలయం వద్ద మెగా ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పిడిజి వైపిసి ప్రసాద్, పిఎంజెఎఫ్ ప్రారంభించారు. మెగా మెడికల్ క్యాంప్‌లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లంపల్లి వెంకట్రావు, సెక్రటరీ నల్లారి శేషగిరిరావు, కోశాధికారి అన్నే నవీన్, సనకా సుబ్బారావు, ఉపద్రష్ట రాంబాబు, మహాంకాళి వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వెనిగండ్ల ఫౌండేషన్ వితరణ

గుడివాడ : నందివాడ మండలం వెన్ననపూడి గ్రామంలో



చెక్కును అందజేస్తున్న వెనిగండ్ల రామకృష్ణ

నాంది వాటర్ ప్లాంట్‌కు నీరు వచ్చే బోరు చెడిపోవడంతో గత కొంత కాలంగా ప్లాంట్ మూత పడింది. ఇటీవల వెన్ననపూడి గ్రామంలో పర్యటించిన వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము దృష్టికి గ్రామస్తులు ఈ సమస్య తెచ్చారు. వెనిగండ్ల ఫౌండేషన్ తరపున వెనిగండ్ల రామకృష్ణ (నాని) గ్రామ పెద్దలకు రూ.8 లక్షలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి తదితరులు పాల్గొన్నారు.

అన్న సమారాధన

గుడివాడ : స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యాన ఉపాధ్యక్షులు పల్లపు అనిల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించారు. బేతవోలు శాంతి వృద్ధాశ్రమంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు ఉరిటి రామారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కోశాధికారి కరణం దేవి వరప్రసాద్, ఉపాధ్యక్షులు గుడివాడ ఈశ్వరరావు, ఆదిరాజు వెంకటేశ్వరరావు, దేసు వెంకట సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : సుంకర రాము

గుడివాడ : యువత క్రీడల్లో రాణించడం ద్వారా దేశానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

జిల్లా యువజన అధికారి సుంకర రాము అన్నారు. స్థానిక ఎస్‌పిఎస్ పాఠశాలలో నెహ్రూ యువకేంద్రం పర్యవేక్షణలో వడ్డాది ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న బ్లాక్ లెవెల్ ఆటల పోటీలు పూర్తయ్యాయి. ఆటల ముగింపు సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పిఎస్ హెచ్‌ఎం టిఎం రాణి, నందివాడ ఎంపిపి పి.ఆదాం, వైఎస్సార్ సీపీ గుడివాడ రూరల్ మండల అధ్యక్షులు మట్టా జాన్‌విక్టర్, ఎన్‌జివో వినోద్, పి.ఇ.టి. మడకా ప్రసాద్, కె. అనురాధ మరియు వడ్డాది రాజేష్ తో పాటు పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి పనులకూ బిల్లుల చెల్లింపు : జనసేన

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయం అధికారులు పనులు చేయకపోయినా, నామమాత్రపు పనులు చేసినా వేలాది బిల్లులు మాత్రం పెట్టుకుంటున్నారనీ, సరైన పనులు చేయకుండా ప్రజాధనాన్ని మాత్రం దుర్వినియోగం చేస్తున్నారని కోడూరు మండల జనసేన పార్టీ నాయకులు ఆరోపించారు. శనివారం కోడూరు మెయిన్‌రోడ్డులోని ఉల్లి శేషగిరిరావు షాపు వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయల సమావేశంలో వారు మాట్లాడారు. కోడూరు గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో జరిగిన పనుల గురించి, నిధులు దుర్వినియోగం గురించి జనసేన పార్టీ నాయకులు మాట్లాడారు. కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని 9 వ వార్డు మెంబర్ దామెర్ల నారాయణరావు మాట్లాడుతూ తమ వార్డ్‌లో 11 వ కాలువ వద్ద బోర్లు వేసి ఒకచోట బోర్ వేసినందుకు రూ.73 వేలు, మరో చోట బోరు వేసినందుకు రూ.64 వేలు బిల్లు పెట్టుకున్నారన్నారు. అదే కాలువ గట్టుపై బోరు వేసి ఎస్టీ కాలనీలోకి పైపులైన్ లాగినందుకు రూ.95 వేలు బిల్లు పెట్టుకున్నారన్నారు. పంట కాలువ వద్ద బోరు వేసి ఆకుల ఆంజనేయులు ఇంటి వరకు పైపు లైను వేసినందుకు రూ.84 వేలు, 11 నంబర్ కాలువ గట్టుపై బోరు వేసి ఏడుకొండలు ఇంటి వరకు పైపులైన్ వేసినందుకు రూ.73 వేలు బిల్లు పెట్టుకున్నారన్నారు. ఇలా వేసిన బోర్లు కానీ, పంపులు గాని ప్రస్తుతం ఒకటి కూడా పనిచేయడం లేదన్నారు. గ్రామపంచాయతీ అధికారులకు బోర్డు మీటింగ్ లోను, తాను విడిగా వెళ్లి కలిసి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు.



అసంపూర్తిగా ఉన్న పనులను తెలిపే ప్లకార్డులు ప్రదర్శిస్తున్న నాయకులు

ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని పంపులకు మరమ్మత్తులు చేసి తమ వార్డు ప్రజలందరికీ మంచినీరు సక్రమంగా అందేలా చూడాలని కోరారు. కోడూరు మండల పరిధిలో ప్రతి గ్రామంలో మంచినీటి పంపులు సక్రమంగా పనిచేసేలా చూడాలని కోరారు. వేసవి కాలంలో కోడూరు మండల ప్రజలెవ్వరూ మంచినీటికి ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ మత్స్యకార విభాగం కార్యదర్శి లంకే యుగంధరరావు, ఉల్లి శేషగిరిరావు, బడే వెంకటేశ్వరరావు, నాగం రఘు, జరుగు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం బుద్ధవరం పంచాయతీ పరిధిలో రాజీవ్ కాలనీ వద్ద చెట్టుకు ఉరేసుకుని ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం వెలుగు చూసింది. సమాచారం అందుకున్న గన్నవరం సిఐ కనకారావు తన సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని కిందకి దింపారు. మతుడు ఉరేసుకుని సుమారుగా వారం రోజులు అయినట్లుగా భావిస్తున్నారు. మతుడి జేబులో దొరికిన ఐడి కార్డ్ ఆధార ప్రకారం ఒరిస్సా కి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. సిఐ కనకారావు నేతృత్వంలో ఎస్ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీ జర్నలిస్ట్‌ల హల్‌చల్

గన్నవరం : ద్విచక్ర వాహనాలు, కార్లపై ప్రెస్ స్టిక్కర్లు వేయించుకుని జర్నలిస్టుల పేరుతో కొందరు నకిలీ వ్యక్తులు హల్‌చల్ చేస్తుండటం వివాదాస్పదమవుతోంది. జర్నలిస్ట్‌లలో అసలు, నకిలీ ఎవరు అనేది పోలీసులకు శిరోభారంగా మారింది. దొంగ-నకిలీ జర్నలిస్ట్‌ల కట్టడికి ఆయా ప్రాంతాల ప్రెస్ క్లబ్స్ ముందడుగు వేయాలి. పోలీసులు దృష్టి సారించాలి. జర్నలిస్ట్‌లు రోడ్లపై వాహనాల మీద తిరిగే సమయాల్లో కొంతమంది పోలీసులు ఐడీ, కార్డుతో పాటు అక్రిడేషన్ కార్డు కూడా అడుగుతారు.

పుస్తక మహోత్సవానికి సందర్శకుల వెల్లువ

• విద్యార్థులు, పుస్తక ప్రియులతో సందడి • ఆకట్టుకుంటున్న ప్రజాశక్తి బుక్‌స్టాల్





జ్యోతిర్మయి మళ్ల రచించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎల్‌వి కమిషనర్ ఇంతియాజ్



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన పుస్తక మహోత్సవం పుస్తక ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం 33వ పుస్తక మహెూత్సవం జరుగుతోంది. గతంలో కన్నా ఈఏడాది బిన్నంగా సరికొత్తగా స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. ఈఏడాది దేశవ్యాప్తంగా సుమారు 100కిపైగా పబ్లిషర్లు రాగా, వారికోసం 250పైగా స్టాళ్లను ఏర్పాటుచేశారు. పుస్తక ప్రదర్శన ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతుంది. మధ్యాహ్నం 2 నుండి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుంది. ప్రుస్తక ప్రియులు, కళాశాల, పాఠశాల విద్యార్థు లతో పుస్తక మహోత్సవ్ ప్రాంగణం కళకళలాడుతుంది. ప్రధానంగా సాయంత్రం 4.30 నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పుస్తక ప్రాంగణానికి తరలి వస్తున్నారు.



అన్ని స్టాల్స్ చూసే అవకాశం : ఈఏడాది పుస్తక మహోత్సవ్‌లో ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేశారు. మొదటి స్టాల్ నుండి చివరి స్టాల్ వరకు సందర్శించేందుకు ప్రత్యేకంగా రోప్ ఏర్పాటు చేయడంతో ప్రతి ఒక్కరూ అన్ని స్టాల్స్‌ను తిలకించే అవకాశం కల్పించారు.

చిన్న పిల్లల పుస్తకాలు : పుస్తక మహోత్సవ్‌లో ఎక్కువగా చిన్న పిల్లలకు సంబంధించిన పుస్తకాలు ఎక్కువగా ఉన్నాయి. వ్యక్తిత్వ వికాసం, పోటీ పరీక్షలకు సంబందించిన పుస్తకాలు, డిక్షనరీలు, సైన్సు పుస్తకాలు, మహిళలకు సంబంధించి వంటల పుస్తకాలు, చిన్నారుల కోసం కథల పుస్తకాలు, నీతి కథల పుస్తకాలు ఎన్నెన్నో వివిధ స్టాల్స్‌లో ఉన్నాయి.

ఆకట్టుకుంటున్న ప్రజాశక్తి బుక్‌స్టాల్ : పుస్తక ప్రదర్శనలో ప్రజాశక్తి బుక్ హౌస్ స్టాల్ విశేషంగా ఆకట్టుకుంటుంది. స్టార్ నెంబర్ 48, 49, 50, 51, 52 స్టాల్స్‌లో ఏర్పాటుచేశారు. తెలుగు, ఇంగ్లీషు, భాషల్లో ప్రచురించిన వామపక్ష, రాజకీయ, ఆర్థిక, సామాజిక, పిల్లల సాహిత్య పుస్తకాలు ఎన్నో ఉన్నాయి.

ప్రతిభా వేదికపై చిన్నారులకు పోటీలు : ప్రధాన వేదికపై వివిధ సాహిత్య కార్యక్రమాలు, పుస్తకావిష్కరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. చిన్నారుల కోసం ప్రత్యేకంగా ప్రతి ఏటా ప్రతిభా వేదికను ఏర్పాటుపశారు. ఈఏడాది కూడా పాఠశాల, కళాశాల విద్యార్థులకు వివిధ పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖణ పోటీలను నిర్వహిస్తున్నారు.



సభలో మాట్లాడుతున్న సిపిఎల్‌వి కమిషనర్ ఇంతియాజ్















ఘనంగా ముగిసిన మేరీమాత ఉత్సవాలు

• హాజరైన భారత్ పోప్ ప్రావీన్స్ దూత, హైదరాబాద్ ఆర్చి బిషప్ కార్డినల్ రెవ పూల ఆంతోని





ఆశీర్వాదాలు తీసుకుంటున్న ఎంఎల్ఏ గద్దె రామ్మోహన్



ఆశీర్వాదాలు తీసుకుంటున్న వైసిపి నాయకుడు దేవినేని అవినాష్









దివ్యబలి పూజ నిర్వహిస్తున్న బిషప్‌లు, ఫాదర్లు



ప్రార్థనల్లో పాల్గొనేందుకు వస్తున్న ఆర్చ్ బిషప్‌లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

మూడు రోజుల నుండి జరుగుతున్న గుణదల మేరీమాత ఉత్సవాలు శనివారం రాత్రి ఘనంగా ముగిశాయి. చివరిరోజు ముగింపు ఉత్సవాలకు భారతదేశ పోప్ ప్రాన్సీస్ దూత, హైదరాబాద్ ఆర్చ్ బిషప్ కార్డినల్ రెవ పూల ఆంతోని ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా గుణథల మేరిమాత పుణ్యక్షేత్రానికి విశిష్టత ఉందన్నారు. 99వ ఉత్సవాలు ఇక్కడ జరుగుతున్నాయని అన్నారు. మేరిమాత ప్రతి ఒక్కరికీ జాలి, దయ ప్రేమతో ఉండాలని ఉపదేశం ఇచ్చారన్నారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ దయార్థ్ర హృదయంతో ఉంటూ తోటి వారికి సహాయం చేయాలన్నారు. మనం ఇతరులకు సహాయపడినపుడు నిజమైన ఆనందం కలుగుతుందని, అలాగే ప్రతి ఒక్కరికి మంచి చేయాలని సూచించారు. గుణదల మేరిమాత పుణ్యక్షేత్రం దినదినాభివృద్ధి చెంది ఇంకా ప్రసిద్ధి క్షేత్రంగా వెలుగొందుతుందన్నారు. మేరిమాత వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లతో దర్శనమిస్తుందన్నారు. లూర్థుమాతగా, అమలోద్భవి మాతగా, ఆరోగ్యమాతగా, వేళాంగిణీ మాతగా, నిష్కలంక మాతగా విశ్వవ్యాప్తంగా నీరాజనాలు అందుకుంటోందన్నారు. గుణదల మేరిమాత ఆలయానికి కుల, మతాలకు అతీతంగా పెద్దఎత్తున తరలిరావడం అభినందనీయమని తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఆస్ట్రియా దేశం గుర్క్ కతోలిక పీఠం బిషప్ జోసఫ్ మార్క్వెటెజ్ మాట్లాడుతూ 45 సంవత్సరాల క్రింత భారతదేశానికి వచ్చానని, ఆనాటితో పోలిస్తే ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. బిషప్ రాజారావు పాలనలో విజయవాడ మేత్రాసనలోని గుణదల పుణ్యక్షేత్రం శరవేగందా అభివృద్ధి చెందుతోందన్నారు. అనంతరం బిషప్ గ్రాసి ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పూజాపీఠంపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిషప్ తెలగతోటి రాజారావు, ఫాదర్ పసల తోమస్, పలువురు ఫాదర్లు, గురువులు పాల్గొన్నారు.

పలువురు సందర్శన : గుణదల మేరీమాత ఉత్సవాల చివరి రోజున పలువురు ప్రముఖులు సందర్శించి మేరీమాతకు పూజలు నిర్వహించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్, పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్ పాల్గొన్నారు.





ప్రార్థనల్లో పాల్గొన్న విదేశీ భక్తులు



రాత్రి సమయంలో భక్తుల రద్దీ



ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

లోక్ అదాలత్‌లో 41,539 కేసుల పరిష్కారం

కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక వెల్లడి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాజీ మార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి అరుణ సారిక అన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో శనివారం మచిలీపట్నంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్



మచిలీపట్నంలో



గుడివాడలో



బంటుమిల్లిలో

సి.ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 13 మండలాల్లో 42 బెంచీల ద్వారా జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహించామన్నారు. వీటి ద్వారా 41,539 కేసుల రాజీ ద్వారా పరిష్కారం చేశామన్నారు. వీటిలో 6 బెంచ్‌లను మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించామనానరు. కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొని వారి కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకున్నారన్నారు. వీటిలో 40,826 క్రిమినల్, 177 సివిల్, 134 చెక్ బౌన్స్ క్లైమ్‌లుగాను రూ.3.65 కోట్లు నష్టపరిహారం ఇవ్వటానికి ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయన్నారు. 285 ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించి అవార్డులు జారీ చేశామన్నారు. మచిలీపట్నం కోర్టులలో 2015, విజయవాడ కోర్టులలో 28,647, గుడివాడ కోర్టులలో 2172, నందిగామ 1435 , నూజివీడు 856, మైలవరం 740, జగ్గయ్యపేట 1301, బంటుమిల్లి 529, కైకలూరు 856 ,తిరువూరు 620, గన్నవరం 648 ,అవనిగడ్డ 533,మొవ్వ 519, ఉయ్యూరు 668 కేసులను పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో 10వ జిల్లా అదనపు న్యాయమూర్తి నరసింహమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి.ఆర్ కృష్ణయ్య, అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, కక్షి దారులు పాల్గొన్నారు. **గుడివాడ :** రాష్ట్ర న్యాయ సేవా సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం శనివారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు కాంపౌండ్‌లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. నాలుగు బెంచ్‌లను ఏర్పాటుచేసి మొత్తం 1941 కేసులను పరిష్కరించారు. కక్షిదారులకు రూ.83,15,000లను అందజేశారు. సివిల్ 19, క్రిమినల్ 1844, ఫ్రీ లిటిగేషన్ కేసులు 78లను పరిష్కరించారు. సహకారం అందించిన పోలీస్ అధికారులు, న్యాయవాదులు, బ్యాంక్, బిఎస్‌ఎన్‌ఎల్, ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులు, మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్‌కు 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.రజని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఉయ్యూరు : స్థానిక జూనియర్ సివిల్ జడి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ శనివారం జరిగింది. జూనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ అథార్టీ ఛైర్మన్ సిహెచ్ కిషోర్ కుమార్ కేసులను పరిష్కరించారు. ఐపిసి 44, చెక్ బౌన్స్ 1, సివిల్ 3, న్యూసెన్స్ 621 కేసులను పరిష్కరించారు. అపరాధ రుసుంగా రూ.3,39,630 వసూలు చేశారు. ఈకార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ కోడూరు నాగేశ్వరరావు, న్యాయవాదులు తలకటూరు చంటి బాబు, సుదర్శన్, సదార్ల ప్రసాదరావు, టి.ధనలక్ష్మి, డిసి ప్రతాప్, హరీష్ పాల్గొన్నారు. **బంటుమిల్లి :** బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో 529 కేసులు పరిష్కారమయ్యాయి. తొలుత మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ ఇ.సుధాకరరావు మాట్లాడుతూ కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవడంతో వారి విలువైన సొమ్ము, సమయం ఆదా చేసుకోవడంతో పాటు సత్వర న్యాయం పొందొచ్చునన్నారు. బ్యాంకుకు సంబంధించి 12, ప్రామిసరీ నోటుకు సంబంధించి 2, ఎం సి 1, ఐపిసి 16, అడ్మిషన్స్ ఒకటి, సివిల్ సూట్ ఒకటి, 496 పెట్టీ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుజ్ఞానం అశోక్ కుమార్, తమ్మన సురేష్, సుధాబత్తుల సురేష్, బంటుమిల్లి, కృత్తివెన్ను ఎస్‌ఐలు ఎ.పైడిబాబు, గణేష్ కుమార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు, బ్యాంకు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




ఉయ్యూరులో

ఘనంగా శ్రీకష్ణదేవరాయల మహోత్సవం

ప్రజాశక్తి-ఘంటసాల

శ్రీకాకుళంలోని ఆంధ్ర మహావిష్ణు దేవాలయంలో శ్రీకృష్ణదేవరాయల వారి మహోత్సవం 17 సంవత్సరం దేవాలయ ధర్మదాయ శాఖ నిర్వహణలో దేవాలయ ప్రాంగణంలో శ్రీకష్ణదేవరాయలు వారికి గజమలతో సత్కరించారు. కాసుల పురుషోత్తమ కవి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం చిన్నారులకి అక్షరాభ్యాసం జరిగింది. అనంతరం శ్రీకృష్ణదేవరాయలు వారి వేదికపై వారి చిత్రపటాన్ని పూలమాలతో కాసుల పురుషోత్తమ కవి వంశీయులు కాసుల కృష్ణంరాజు, ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు, రామకృష్ణ, అర్జునరావు, రమేష్, దేవాలయ సిబ్బంది సత్కరించారు. అనంతరం భవానీ బృందం కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రముఖ మెజీషియన్ ఇంద్ర చేత ఇంద్రజాల మహేంద్రజాల ప్రదర్శన జరిగింది. స్కూలు విద్యార్థి, విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, మ్యూజికల్ ఛైర్, తంబోలా, గేమ్ వన్ మినిట్ గేమ్ షో, చెప్పుకోండి చూద్దాం, పరుగుపందెం పోటీలు తదితర అంశాలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కాసుల కృష్ణంరాజు మిమిక్రీ, మాట్లాడే బొమ్మ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. శ్రీకాకుళం ఆంధ్ర మహావిష్ణు దేవాలయంలో జరిగిన వేడుకల్లో భక్తులకు ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో యాంకర్ గా కోటా సంజన వ్యవహరించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్.ఎస్.చక్రధర్ రావు పర్యవేక్షించారు.



నూతన మొబైల్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న అన్నపురెడ్డి వారి కాంప్లెక్స్‌లో మండలి ఉదయభాస్కర్ నూతనంగా ఏర్పాటుచేసిన మొబైల్ షాప్‌ను మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలి ఉదయభాస్కర్ మొబైల్ టెక్నాలజీ గురించి హైదరాబాదులో ప్రత్యేక శిక్షణ తీసుకొని కొంతకాలం అక్కడే పని చేసి అవనిగడ్డలో నూతన షాపును ప్రారంభించటం సంతోషకరమన్నారు. నేటి యువత చదువు పూర్తయిన తర్వాత



ఖాళీగా లేకుండా ఉద్యోగం లేదా, ఇష్టమైన రంగంపై దృష్టి పెట్టి రాణించాలన్నారు. తల్లిదండ్రుల మీద ఆధారవడకుండా స్వశక్తితో జీవిస్తూ వృద్ధిలోకి రావాలని కోరారు. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే స్వయం ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పారని శేషబాబు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, మండలి వినయ్, రాంగోపాల్, తుంగల నరేష్, తోట ఆంజనేయులు, నాదెండ్ల జేమ్స్, కోసూరి అవినాష్, బొప్పన పృధ్వీ, పప్పుశెట్టి శ్రీనివాసరావు, గరికపాటి శ్రీను, గుగ్గిలం అనిల్, బచ్చు ప్రశాంత్, తిమ్మన వంశీ, రేపల్లె రోహిత్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

200 మంది రోగులకు వైద్యసేవలు

ఘంటసాల : స్వాతి వారపత్రిక అధినేత వేమూరి బలరామ్ పుట్టిన రోజును పురస్కరించుకుని ఘంటసాలోని ఘంటసాల కళాతోరణంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. విజయవాడకు చెందిన విజయ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు కిడ్నీలో రాళ్లు, కిడ్నీ వాపు,



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మూత్రకోశ వ్యాధులు, ఆయాసం, ఎలర్జీ, షుగర్, బిపి, విషజ్వరాలు, మెదడు, వెన్నుపూస సమస్యలు, కీళ్ల నొప్పులు, హెర్నియా, జీర్ణకోశ తదితర వ్యాధులతో బాధపడే రోగులను పరీక్షించారు. తొలుత ఈ వైద్యశిబిరాన్ని ఘంటసాల పి.హెచ్.సి వైద్యులు వేమూరి ప్రమోద్ ప్రారంభించగా, 200 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పవన్, డాక్టర్ మణికంఠ, డాక్టర్ సాయి, డాక్టర్ సత్య ఫణీంద్రలు వైద్యసేవలందించగా, విజయా సూపర్ స్పెషాలిటీ వైద్యశాల జనరల్ మేనేజర్ ఎన్.బాలు, గ్రామ ప్రముఖులు వేమూరి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ల నియామకం

మొవ్వ : వైసిపి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసేందుకు మొవ్వ మండలానికి కన్వీనర్, కో కన్వీనర్‌లుగా ఐదుగురు సభ్యులు నియామకం అయ్యారు. కన్వీనర్‌గా యేనుగు మణికంఠవాసు ,కో కన్వీనర్లుగా పిన్నమనేని పవన్ రావు, కుక్కల హరీష్,పెదపూడి రాధాకృష్ణ, అయ్యంకి నాగార్జునలు నియమితులయ్యారు.

ఘంటసాలకు ఘన నివాళి



ఘంటసాల మండలంలో



అవనిగడ్డలో

ప్రజాశక్తి-యంత్రాంగం

సినీ నేపథ్య గాయకులు కీర్తిశేషులు ఘంటసాల వెంకటేశ్వరరావు 49వ వర్ధంతి కార్యక్రమాలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం జరిగాయి. అవనిగడ్డ :స్థానిక గాంధీ క్షేత్రంలో ఘంటసాల వెంకటేశ్వరరావు చిత్రపటానికి గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రావు, లలిత కళా సమితి కార్యదర్శి కూనప రెడ్డి చంద్రశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ క్షేత్రం అభివృద్ధి కమిటీ కార్యదర్శి మతి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే రాఘవ, పుల్లగోరు రాజేంద్రరావు, గోశాల బాలకోటేశ్వరరావు, నడకుదుటి రవి, కొక్కిలిగడ్డ లక్ష్మణరావు, నాగిడి శ్యామలాబాబు, రేపల్లె అంకినీడు తదితరులు పాల్గొన్నారు. **ఘంటసాల :** శ్రీకాకుళంలోని శ్రీ ఆంజనేయస్వామి గుడి వద్ద ఘంటసాల అభిమాని కనకయ్య ఆధ్వర్యంలో పలువురు నివాళులర్పించారు. శ్రీకాకుళం ఎంపిటిసి సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), మాజీ ఎంపీటిసి ఆత్కూరి సీతారామరాజు, దాసం రామకృష్ణ, సాయి, గాదె వెంకటేశ్వరరావు, వేణు, డాంగే కుమార్ పాల్గొన్నారు. **గుడివాడ :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ ఆధ్వర్యాన కోగంటి రాజబాపయ్య చౌక్ సమీపంలోని ఘంటసాల విగ్రహానికి క్లబ్ నేతలు అర్జా ప్రసాద్, వంగపండు బ్రహ్మాజీ, లోయ వెంకటేశ్వరరావు, మెరుగుమాల శివరామకష్ణ, బొగ్గరపు తిరుపతయ్య, జనసేన ఆర్.కె., మైనార్టీ నాయకులు షేక్ మీరాషరీఫ్, బొప్పన కుటుంబ రావు, లింగం చిట్టిబాబు, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు, సత్యనారాయణ, రూప్‌చంద్ జైన్, ట్రాఫిక్ ఎస్‌ఐ ప్రసాద్, కొనకళ్ళ సీతయ్య, జుఝువరపు వెంకటేశ్వరరావు, అయ్యప్ప (జనసేన) పూలమాలలు వేసి నివాళులర్పించారు. చౌటపల్లిలో ఘంటసాల స్మారక సంగీత కళాపీఠం అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు ఆధ్వర్యాన నివాళులర్పించారు. ఘంటసాల మేనల్లుడు ర్యాలి నాగేశ్వరరావు, ఘంటసాల చైతన్యవేదిక అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి (బాపట్ల), అర్జా గజేంద్రరావు (విజయవాడ), మరీదు శ్రీనివాసరావు (గుడివాడ), పాతర్లపల్లి సాయిబాబు (విజయవాడ), దండమూడి సీతారామస్వామి, అట్లూరి తిరుమలేశ్వరరావు, వై. భానుమతి తదితరులు నివాళులర్పించారు.

శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బంటుమిల్లి

కృత్తివెన్ను మండలంలోని శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాల వాల్ పోస్టర్‌ను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి, పెడన శాసనసభ్యులు జోగి రమేష్, ఆలయ ఛైర్మన్ పట్టపు నాగేశ్వరరావు, గోపిశెట్టి రామ వెంకట అమృత లింగం (చిన్న), ఆలయ ఇఓ శింగనపల్లి శ్రీనివాసరావు తదితర ప్రముఖులు శనివారం ఆవిష్కరించారు.



శివరాత్రి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి జోగి రమేష్, ఇఓ

కథల ద్వారా ప్రజల్లో చైతన్యం తెచ్చిన రాచమల్లు

శత జయంతి సభలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కథల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసి ప్రజలను చైతన్యం చేసిన సాహితీవేత్త రాచమల్లు రామచంద్రారెడ్డి అని పలువురు వక్తలు అన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న విజయవాడ పుస్తక మహోత్సవంలో శనివారం గొల్లపూడి మారుతీరావు సాహిత్యవేదికపై రాచమల్లు రామచంద్రారెడ్డి (రారా) శతజయంతి సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సాహిత్య విమర్శకులు జి.ఓబులేసు మాట్లాడుతూ సామాన్యులకు అర్థమయ్యే సాహిత్యాన్ని అందించాలని రాచమల్లు భావించేవారని అన్నారు. సమాజాన్ని, మార్క్సిజాన్ని ఆకళింపు చేసుకుని రచనలు చేశారని పేర్కొన్నారు. దిగంబర కవులను మొహమాటంలేకుండా విమర్శించారని చెప్పారు. సీనియర్ పాత్రికేయులు మందలపర్తి కిషోర్ మాట్లాడుతూ అనువాదం అనేది అసరం నుండి పుట్టాలన్నారు. శాస్త్రోక్తంగా చెప్పాలని భావించి చాదస్తాన్ని ప్రదర్శించకూడదన్నారు. రారా కఠినమైన విమర్శకుడని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు గడ్డం కోటేశ్వరరావు రాచమల్లు తెలుగు సాహిత్య విమర్శకులకు కొన్ని ప్రమాణాలు నిర్దేశించారని చెప్పారు. రారా గొప్ప సాహిత్య సంపాదకుడు అన్నారు. పుస్తక మహోత్సవ ప్రారంభ సభలో జ్యోతిర్మయి మళ్ల రూపొందించిన పుస్తకాన్ని సిసిఎల్ఎ కమిషనర్ ఎ.ఎమ్‌డి.ఇంతియాజ్ ఆవిష్కరించారు. ఈ సభకు ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ బాధ్యులు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్టూనిస్ట్ సజ్జా జయదేవ్, సినీ దర్శకులు శంకు, ప్రముఖ చిత్రకారులు కళాసాగర్ పాల్గొన్నారు.

ఆరేళ్ల బాలుడు దియాన్ష్ అద్భుత విజయం

పెనమలూరు : కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన చెందిన ఆరేళ్ల బాలుడు నాదెళ్ల దియాన్ష్ అరుదైన రికార్డును సాధించాడు. కానూరులో ఒకటో తరగతి చదువుతున్న ఆరేళ్ల నాలుగు నెలల దియాన్ష్ 128 దేశాల జాతీయ జెండాలను చూసి 2.25 నిమిషాల్లో గుర్తించాడు. దియాన్ష్ ప్రతిభను ఈ ఏడాది జనవరి 12న జరిగిన ఆన్‌లైన్ పరీక్షల్లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు గుర్తించారు.



అనంతరం ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ తరపున అభినందనపత్రం, మెడల్, గత సంవత్సరం బుక్స్ పంపారు. దియాన్ష్‌ను ఆయన తల్లిదండ్రులు గౌతమ్ కష్ణ, ప్రియాంక, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, బంధువులు అభినందించారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు అభినందనలు తెలిపారు. ఇప్పుడు 135 దేశాల జాతీయ జెండాలను గుర్తిస్తున్నాడని తల్లిదండ్రులు గౌతమ్ కష్ణ, ప్రియాంక తెలిపారు.




విమానాశ్రయం కారిడార్ పనులను పరిశీలించిన ఎంఎంసి కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. అధికారులతో కలిసి జాతీయ రహదారి వెంట చేపడుతున్న గన్నవరం విమానాశ్రయం కారిడార్ పనులను పరిశీలించారు. నాణ్యత విషయంలో ఏవిధమైన రాజీపడకుండా ఎప్పటికప్పుడు వాటి నాణ్యత ప్రమాణాలు స్వయంగా పరిశీలించి పనుల వివరాలు అడిగితెలుసుకుంటూ పలు సూచనలు ఇచ్చారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రామవరప్పాడు రింగు, ప్రసాదంపాడు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి మెటీరియల్ త్వరగా తెప్పించుకుని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇంకా రామవరప్పాడు రింగు నుండి నిడమానూరు జంక్షన్ వరకు 3.5 కిలోమీటర్ల మేర జరగాల్సిన పనులను 10 రోజులలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈపర్యటనలో ఇఇ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా శనివారం అలంకార సెంటర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ నియోజకవర్గ నాయకులు వంశీకృష్ణ హాజరయ్యారు. 36వ డివిజన్ అధ్యక్షులు యాంపాటి ప్రభు, నగర ఉపాధ్యక్షులు కామెళ్ల సోమనాథనం, నగర ప్రధాన కార్యదర్శి దాకమరి నాగేష్ పాల్గొన్నారు. అనంతరం వంశీకృష్ణ మాట్లాడుతూ సెంట్రల్‌లో 5వేల సభ్యత్వాల నమోదు లక్ష్యంగా కృషి చేయాలన్నారు.



పగిలిన మంచినీటి వాటర్ పైప్‌లైన్

రోడ్డుపై నీటిప్రవాహం - బారికేడ్లు పెట్టి వదిలేసిన వైనం

ప్రజాశక్తి-విజయవాడ : పిఎన్ బస్‌స్టేషన్ ఔట్ గేట్ ఎదురు ప్రధాన రహదారి కూడలిలో వాహనాల రద్దీతో పాటు వత్తిడి కారణంగా భూగర్భంలో ఉన్న వాటర్ పైప్‌లైన్ దెబ్బతిని, వాటర్ పైకి ఫ్లో అవుతూ నాలుగు కూడలి మధ్య రోడ్డు మెతకిచ్చి దెబ్బతినడంతో వాహనాల రాకపోకలు ప్రతి నిమిషం ట్రాఫిక్ జామ్ అవుతూ, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. ఈ పరిస్థితి గత వారం రోజుల నుంచి ఉన్నప్పటికీ అటు ఆర్‌అండ్‌బి కానీ, ఇటు నగరపాలక సంస్థ అధికారులు కానీ, కనీసంగా ఆర్‌టిసి అధికారులు కానీ ఏ ఒక్కరూ కూడా రోడ్డు మరమ్మతు పనులు చేయాలని ముందుకు రాకపోవడం గమనార్హం. ఈ రహదారిపై రోజుకు భారీ సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. అతి వేగంగా వచ్చే వాహనాలు ఇక్కడకొచ్చేసరికి స్పీడ్ నియంత్రణ చేసుకోలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. నాలుగు కూడలి మధ్యలో దెబ్బతిన్న రోడ్డు మీదుగా వాహనాలు వెళ్లితే రోడ్డు కుంగిపోయి, వాహనాలు దిగబడిపోతాయోమోనని రోడ్డు మధ్యలో రెండు వైపుల ఇనుప బారికేడ్లు,ట్రాఫిక్ వద్ద ఏర్పాటుచేసే ప్లాస్టిక్ పిల్లర్స్‌ను అడ్డుగా పెట్టి, చేతులు దులుపుకున్నారు. దీని వల్ల రోడ్డుపై ఫ్రీగా వెళ్లేందుకు మార్గం కుదించుకుపోయి ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఇదే మార్గం ద్వారా ఆర్టీసి బస్‌స్టేషన్‌లోకి, స్వర్ణపురిలోకి, పద్మావతి ఘాట్ (ఇ-3 ఫుడ్ కోర్టు)లోకి,మరీ ముఖ్యంగా ప్రధాన రహదారిపై రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. భూమి లోపల



దెబ్బతిన్న పెద్ద వాటర్‌పైప్‌కు మరమ్మతు పనులు చేయడంతో పాటు రోడ్డును సైతం బాగు చేయాల్సి ఉంది. వాహనదారులు, పాదచారులు, ప్రయాణికులు గత వారం రోజుల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సంబంధిత ఆయా శాఖల అధికారులు కనీసంగా కూడా స్పందించకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికయినా కార్పొరేషన్, ఆర్‌అండ్‌బి, ఆర్టీసి సంబంధిత అధికారులు స్పందించి, పైప్‌లైన్‌కు మరమ్మతులతో పాటు రోడ్డును కూడా బాగు చేసి, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేయాలని ప్రయాణికులు, వాహన దారులు కోరుతున్నారు.

14 నుండి మచిలీపట్నం-కర్నూల్ సిటీ రైలు తాత్కాలికంగా రద్దు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మునుమాక, సావల్యాపురం, సంతమంగుళూర్ స్టేషన్ల మధ్య రైల్వే నాన్ ఇంటర్ లాకింగ్ పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారానికి మూడు రోజులు ప్రయాణించే ట్రైన్ నంబర్ 07067 మచిలీపట్నం - కర్నూల్, 07068 కర్నూల్ సిటీ - మచిలీపట్నం రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే పబ్లిక్ రిలేషన్ అధికారి సిహెచ్ రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14, 16, 18, 20, 22, 24, 26, 28 తేదీల్లో బయలుదేరే ట్రైన్ 07067, ట్రైన్ 07068 తేదీ 5, 17, 19, 21, 23, 25, 27, మార్చ్ 01 లలో బయలుదేరే రెండు రైళ్లను నిలిపివేసినట్లు తెలిపారు.

ఘంటసాల 49వ వర్ధంతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ఘన గాంధరుడు ఘంటసాల 49వ వర్ధంతి సందర్భంగా ఘంటసాల, ఎస్‌పి. బాలు సినీ రంగ విభాగం ఆధ్వర్యంలో శనివారం పట్టణములో కోదాడ రోడ్డులోని ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కే డి సి సి బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వార్డ్ కౌన్సిలర్ వి మనోహర్, ఘంటసాల ఆరాధన కమిటీ అధ్యక్షులు మీసాల బాబ్జి, సెక్రటరీ వైశ్వరత్న చారు గుండ్ల వెంకట లక్ష్మీనారాయణ కొండ, అబ్బాస్ ఆలీ, పి కష్ణమూర్తి, కొత్త పురుషోత్తం, కనపర్తి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకంనకు కూకట్ పల్లి, హైదరాబాద్‌కు చెందిన జి. పవిత్ర రూ. 1,00,000లు ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబుని శనివారం కలిసి చెక్కు రూపంలో దేవస్థానానికి విరాళం అందజేశారు. దాత కుటుంబానికి ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

బొండా జగన్మోహనరావుకు డ్రీమ్ పెయింట్ బ్రష్ అవార్డు

ప్రజాశక్తి - భవానీపురం : గిరిజన గీతశిల్పిగా పేరుపొందిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవానీపురం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ప్రముఖ చిత్రకారుడు బొండా జగన్మోహనరావుకు పశ్చిమ బెంగాల్‌కు చెందిన డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ నిర్వహించిన ఆన్‌లైన్ పోటీల్లో 'ఇండియన్ ప్రెస్టీజియస్ హానర్ అవార్డు' లభించింది. ఆన్‌లైన్‌లో డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ దేశవ్యాప్తంగా ఈ పోటీలు నిర్వహించినట్లు బొండా జగన్మోహనరావు తెలిపారు. బొండాకు ఈ అవార్డును నిర్వాహకులు పోస్టు ద్వారా పంపించగా శనివారం ఆయన ఈ అవార్డును అందుకున్నారు. గిరిజన మహిళల జీవితాన్ని ప్రతిబింబిస్తూ తాను గీసిన చిత్రానికి ఈ అవార్డు లభించిందని ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగిన ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో చిత్రకారులు పాల్గొన్నారని, ఈ పోటీల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డు తనకు లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

దుర్గాఘాట్‌లో భక్తుల ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి ఎదురుగా గల దుర్గాఘాట్‌లో భక్తులకు కల్పించిన ఏర్పాట్లపై ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు సంబంధిత దేవస్థానం అధికారులతో కలిసి పరిశీలించారు. శనివారం చైర్మన్ పాలకమండలి సభ్యులు మరియు సాంకేతిక విభాగం సిబ్బందితో కలిసి కొండ దిగువన గల దుర్గా ఘాట్‌లో భక్తుల సౌకర్యార్థం ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా భక్తులు జల్లు స్నానం కాకుండా కష్టం నదిలో స్నానం చేసే విధంగా ఏర్పాట్లు చేయవలసిందిగా అధికారులను ఆదేశించినారు. మహిళలు దుస్తులు మార్చుకొనుటకు షెడ్లును పెంచాలని, తాత్కాలిక మరుగు దొడ్లు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్యం మరింత మెరుగు పరచవలసిన ఆవశ్యకత ఉందని అందుకు సంబంధించిన చర్యలు తక్షణమే తీసుకోవాలని సంబంధిత విభాగం అధికారులకు సూచించారు. అక్కడ వ్యాపారం నిర్వహించు హాకర్లను వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బచ్చు మాధవి, చింకా శ్రీనివాసు, చింతా సింహాచలం, బుద్దా రాంబాబు మరియు కార్యనిర్వాహక ఇంజనీరు లింగం రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు సత్యనారాయణ, రవీంద్ర, సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ అశోక్ మరియు ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ కార్యక్రమం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తెలుగుదేశం పార్టీ 48వ డివిజన్ వాగు సెంటర్ మూడవ రోజు ఇదేం ఖర్మ కార్యక్రమం ఆంజనేయ వాగు వద్రపేట నందు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు 100 కుటుంబాలను కలిసి వారి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు, స్థానిక 48వ డివిజన్ యూనిట్ ఇంచార్జ్ ఆర్. మాధవ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం చేసిన పనులు వల్ల ప్రజలు విసుగు పోయి ఉన్నట్లు కుటుంబ సమస్య పార్టీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వైసిపి ప్రభుత్వం ఇంటి పన్ను, వాటర్ పన్ను దారుణంగా పెంచారని, ప్రజలు బెంబేలెక్కిపోతున్నారని చెప్పారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలు నడ్డి విరుస్తున్నట్లు తెలిపారు. ఈ వివరాలు నియోజక వర్గ, రాష్ట్ర పార్టీ కార్యాలయానికి అందజేయనున్నామని, ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకురాలు బొంత సీతమ్మ, బొమ్మిడి త్రినాథ్ పాల్గొన్నారు.

అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు వర్తింపు : పేర్ని

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

మానవీయ బంధాన్ని ఏర్పరచుకునే ఉద్దేశ్యంతోనే కన్వీనర్లు, గృహ సారధుల ప్రధాన లక్ష్యంగా కృషిచేయాలని శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని)పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే పేర్ని నాని అధ్యక్షతన జరిగిన సచివాలయం కన్వీనర్లు, గృహ సారథుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మా నమ్మకం నువ్వే జగన్' అనే కార్యక్రమం ద్వారా గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సహాయంతో తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వారికి



సమావేశంలో మాట్లాడుతున్న పేర్ని వెంకట్రామయ్య (నాని)

వివరించాలన్నారు. గత ప్రభుత్వం ప్రజలను మోస పర్చిన విధానం, ప్రస్తుత జగన్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి వారికి స్పష్టంగా అవగాహన కల్పించాలన్నారు. వారి అనుమతితో డోర్ స్టికర్, మొబైల్ స్టికర్ అంటించే బాధ్యత మీరంతా తీసుకుని పార్టీని ప్రజల్లోకి మరింత చేరువ చేసెలా చూడాలన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థలోని 50 డివిజన్లు 34 గ్రామపంచాయతీల్లో సూక్ష్మ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని గుర్తించి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. మచిలీపట్నం నియోజవర్గంలో 2,600 మంది గృహ సారథులు ఎంతో బాధ్యతగా ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు ఈనెల 20వ తేదీ నుంచి సిద్ధంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, వైఎస్సార్ పార్టీ యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి, మండల కన్వీనర్ గూడవల్లి నాగరాజు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు లంకే వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, గ్రామ పంచాయతీల సర్పంచులు, నియోజకవర్గ వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు)

పేదోళ్ల సొంతింటి కలను సాకారం చేయడానికి



గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ కృషి చేస్తున్నారని ఉంగుటూరు ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. నాగవరప్పాడు గ్రామంలోని జగనన్న లే అవుట్‌లో అప్రోచ్ రోడ్డును యుద్ధప్రాతిపదికన 24 గంటల్లో 170 మీటర్లు పనులు పూర్తిచేయించారు. శనివారం ఆయన మాట్లాడుతూ లే అవుట్‌లోని 73 మంది లబ్ధిదారులు త్వరితగతిన ఇల్లు నిర్మాణం చేసి అందరూ సొంత ఇల్లులో సంతోషంగా జీవించాలని కోరారు.

జాతీయస్థాయిలో ఇద్దరు క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-నాగాయలంక

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి రెండు పతకాలు లభించాయి. మధ్యప్రదేశ్లో జరుగుతున్న ఈ క్రీడల్లో బాలికల యాంకింగ్ 1 విభాగం స్లో లోన్ ఈవెంట్లో నాగిడి గాయత్రి రజత పతకాన్ని సాధించింది. బాలుర కానోయింగు స్లో లో విభాగంలో వేముల అచ్యుత్ కుమార్ నిలిచి కాంస్య పతకాన్ని అందుకున్నారు. ఇద్దరు నాగాయలంకకు చెందిన వారు కావడంతో గ్రామస్తులు, క్రీడాకారులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్కాలర్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ పట్నాయక్ వారికి పూలమాలవేసి నాగాయలంక పురవీధుల్లో భారీ ఊరేగింపు ఏర్పాటుచేశారు.

సిఎం జగన్‌ను మళ్లీ ఆశీర్వదించండి : మంత్రి

ప్రజాశక్తి గూడూరు

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ శనివారం గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించి ఇంత పెద్ద ఎత్తున పథకాలు అందిస్తున్న జగనన్నను ఆశీర్వదించాలని



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

కోరారు. ఈ పర్యటనలో మంత్రి గ్రామంలో ఎంపీపీ స్కూలు సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించారు. బాగా చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి చిన్నారులను ఆశీర్వదించారు. పాఠశాల భవనం శ్లాబ్ పెచ్చులూడి ఉండటాన్ని మంత్రి గమనించి ఎంపీపీ నిధులతో మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో నిరుపేదలు మరుగుదొడ్లు నిర్మించుకోవటానికి రూ.15 వేలు మంజూరు పత్రాలను గంజాల నాంచారమ్మ తదితర లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. గ్రామ పరిధిలో భద్రాచలం డొంక అభివృద్ధి చేయాలని మంత్రిని కోరగా, గ్రావెల్ రోడ్డుగా అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఐదుగుళ్లపల్లి గ్రామం నుండి కొంత మంది మహిళలు మంత్రిని కలిసి ఇళ్ల స్థలాల సమస్య వివరించగా అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆందోళన చెందొద్దని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో గూడూరు ఎంపీపీ సంఘ మధుసూదనరావు, జెడ్పీటీసీ వేముల సురేష్, రంగబాబు, వైసీపీ నాయకులు తలుపుల కృష్ణ, కారుమంచి కామేశ్వరరావు, గ్రామ సర్పంచ్ బొర్రా సాంబశివయ్య, ఎంపీటీసీలు పిట్ల రామిరెడ్డి, మెట్ల సాయికుమారి, పిఎసిఎస్ చైర్మన్ దాసరి రమేష్, ఆర్‌బికె మండల చైర్మన్ పర్ణం మహాలక్ష్మి నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు సోమరౌతు రాంబాబు, వివిధ శాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణమూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గ్రామ పురోగమనానికి దోహదం చేసిన ప్రగతి శీలి, విద్యాపోషకుడు, రైతుకు నేస్తం, ఎఎఎన్ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, పాలిటెక్నిక్ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్సుమిల్లి అశ్వర్థ నారాయణ మూర్తి 36వ వర్ధంతి శనివారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరిగింది. మేనేజింగ్ ట్రస్టీ కొడాలి వెంకట



వృద్ధులకు ఆర్థిక సహాయం చేస్తున్న నిర్వాహకులు

కృష్ణారావు అధ్యక్షత వహించారు. అడుసుమిల్లి అశ్వర్ధనారాయణమూర్తి విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివా వేసి, పుష్పాంజలి ఘటించారు. కొడాలి వెంకట కష్ణారావుగారు మాట్లాడుతూ అడుసుమిల్లి అశ్వర్ధనారాయణమూర్తి సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయాలు, కార్యాచరణ, వ్యక్తిత్వం నేటి యువతకు మార్గదర్శకమన్నారు. ప్రయివేటు ట్రస్ట్ ద్వారా గుడ్లవల్లేరులోని పేద రోగులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామనానడ్రు. 20 మంది నిరుపేద స్త్రీ, పురుషులకు ఏడాదిపాటు అందించేందుకు రూ.300 నెలసరి జీవన భృతి, స్థానిక వైద్యులు సిఫారసు చేసిన ఆరుగురు నిరుపేద రోగులకు ఒక్కొక్కరికి రూ.1500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలు కొడాలి వెంకట కృష్ణారావు, ఉప్పలపాటి సత్యనారాయణ, పొట్లూరి వెంకట్రావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు , పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.వి.వి.సత్యనారాయణ, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్, డాక్టర్ బి.కరుణ కుమార్, ఎ.ఎన్.ఎం అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, హెడ్ మాస్టర్ మురళీకృష్ణ, వివిధ శాఖాధిపతులు, కొడాలి శరత్, ఎం.శివ ప్రసాద్ పాల్గొన్నారు.

సమర్థవంతంగా పనిచేయాలి

ప్రజాశక్తి-గన్నవరం

డ్వాక్రా మహిళల సమస్యల విషయంలో సమర్థవంతంగా పనిచేసి పదవికి వన్నె తేవాలని పలువురు ప్రతినిధులు, ఉద్యోగ సంఘ నాయకులు ఆకాంక్షించారు. గన్నవరం మండల సమాఖ్య అధ్యక్షురాలుగా ఎంపికైన దేవరపల్లి సుశీల-ఏసుబాబులను దావాజీగూడెంలోని స్వగృహంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ఎంఇఎఫ్ నాయకులు, ఉపాధ్యాయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు శనివారం కలిసి అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, దుశాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఎలీషా దేవ సహాయం మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు సేవ చేయడానికి సుశీలకు ఎమ్మెల్యే వంశీ అవకాశం కల్పించడం శుభ పరిణామమన్నారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు సకాలంలో రుణాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ దేవరపల్లి జయరాజు, ఎంఇఎఫ్ నాయకులు కోటేశ్వరరావు, జయరాజు, న్యాయవాది తిరువీధి వెంకయ్య, ఎస్‌టియు నాయకులు విద్యాసాగర్, దావాజీగూడెం గూడెం సంఘ పెద్దలు కృష్ణ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సుశీల దంపతులను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆదర్శ కమ్యూనిస్టు చల్లపల్లి కుచేలరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు

సమాజ అభివృద్ధి కోసం కమ్యూనిస్టులు కీలకపాత్ర వహిస్తారని ప్రజా సమస్యల కోసం పరిష్కారానికి కృషి చేసేది కూడా వారేనని ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు అన్నారు. ఉయ్యూరు మండలం కాటూరులో



మాట్లాడుతున్న ఎం.హరిబాబు

కీర్తిశేషులు చల్లపల్లి కుచేలరావు ప్రథమ వర్ధంతి సభ శనివారం జరిగింది. తొలుత కుచేలరావు చిత్రపటానికి హరిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారం చేయడంలో ఘోరంగా విఫలం చెందాయన్నారు. తుదిశ్వాస విడిచే వరకూ కుచేలరావు సిపిఎం ఆశయం కోసం పనిచేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.శివ నాగేంద్రం, ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్ , మండల కమిటీ సభ్యులు కొడాలి ఏసుపాదం, సజ్జా బాలగంగాధర్, బి.కీర్తి, అన్నే సుబ్బారావు, గ్రామ నాయకులు మోహన్‌రావు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆపద మిత్రలకు శిక్షణ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

స్థానిక ఈశ్వర్ రెసిడెన్సీలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ అథారిటీ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ వంగర శేషగిరిరావు, డాక్టర్ తోట వీరేంద్రనాథ్, కోఆర్డినేటర్ సాయి అరుణ్ శనివారం



కిట్లను అందజేస్తున్న సాయి అరుణ్

ప్రథమ చికిత్సకు సంబంధించి తరగతులు బోధించారు. రాష్ట్రంలో ఎంపిక కాబడిన 5400 ఆపదమిత్రలకు విపత్తులు నిర్వహణ, ప్రథమ చికిత్సలకు ఇచ్చే శిక్షణలో భాగంగా జిల్లాలోని 100 మందికి శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈనెల 9 నుండి 17 వ తేదీ వరకు 9 రోజుల పాటు రెండు బ్యాచులగా శిక్షణ నిర్వహించనున్నారు.

కెఆర్‌యు పరీక్షల నియంత్రణ అధికారిగా సుశీల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

డిపార్ట్మెంట్ ఆఫ్ బయో సైన్సస్, బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎల్.సుశీలను కృష్ణా యూనివర్శిటీ పరీక్షల నియంత్రణాధికారిగా, లైసన్ ఆఫీసర్, ఎ. పి. సీ. ఎఫ్. ఎస్. ఎస్ ఎక్సామినేషన్స్‌గా ఇంజనీరింగ్ కాలేజ్‌లో , కంప్యూటర్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.సుజయ్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.రామిరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రజలారా...క్షమించండి : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నియోజకవర్గ ప్రజలారా తనను మన్నించండి..అంటూ వైసిపి నేత యార్లగడ్డ వెంకట్రావు కోరారు. పమిడిముక్కల మండలం పెనుమత్స గ్రామంలో శనివారం జరిగిన ఓ ఫంక్షన్ హాలు ప్రారంభోత్సవంలో ఆయన ఉద్వేగంగా మాట్లాడారు. అందరూ తనను అర్థం చేసుకోవాలనీ సురేంద్ర బాబు లాంటి అధికారి ఉంటే తాను వైఫల్యం చెందే వాడిని కాదన్నారు. ఒక ఓటమి మరో గెలుపుకు నాంది అని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. నా ఓటమి తర్వాత చెప్పకుండా వచ్చినందుకు గన్నవరం నియోజకవర్గం ప్రజలు తనను మన్నించాలని కోరారు. తాను గన్నవరం రాజకీయాల్లోనే కొనసాగుతానన్నారు. ఈ కార్యక్రమానికి గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల నుంచి పెద్ద ఎత్తున వైసిపి నాయకులుగా ఉన్నవారు వెళ్లి హాజరవడం విశేషం.



ఎస్‌ఎఫ్‌ఐ ప్రజ్ఞా వికాసం గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : పదో తరగతి మోడల్ పరీక్ష పోస్టర్‌ను ఎస్ ఎఫ్ఐ, యుటిఎఫ్ నాయ కులు మద్దులపర్వ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ వీరారజు చేతులమీదుగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్.వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ రెడ్డిగూడెం మండల నాయకులు కే.బాలు మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం " ప్రజ్ఞా వికాసం పేరుతో 10 వ తరగతి మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష ఈనెల 20వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 3 గంటల 30 నిముసాల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులలో పరీక్షల భయాన్ని పోగొట్టి మనోధైర్యాన్ని నిలిపేందుకు ప్రముఖ విద్యావేత్త , కష్ణా , గుంటూరు గ్యాడ్యుయేట్ ఎం.ఎల్.సి. కె.ఎస్. లక్ష్మణరావు పర్యవేక్షణలో దీనిని నిర్వహిస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ఫోన్ నెంబర్లు 9394755525, 7671046821లను సంప్ర ్దించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కే.బాలు, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

తలశిల రఘురాంను ఓదార్చిన వంశీ

ప్రజాశక్తి-విజయవాడరూరల్ : ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాంను గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ శనివారం గొల్లపూడి లోని స్వగహంలో పరామర్శించారు. రఘురాం భార్య ఇటీవల మృతిచెందిన నేపథ్యంలో మనోధైర్యంగా ఉండాలని ఓదార్చారు. శాసనసభ్యులు వెంట కొమ్మ కోట్లు,చెన్ను కమల్ రాజు, కోనేరు సుబ్బారావు, మాదు సుబ్బారావు, దూరు రత్నం, ఆర్ వి ఆర్, తదితరులు ఉన్నారు.

భారత యువశక్తి అమోఘం

- డిఆర్‌డిఒ మాజీ చైర్మన్ సతీష్‌రెడ్డి



మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : భారత యువశక్తి అమోఘమైన ప్రగతిని సాధిస్తుందని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, కేంద్ర రక్షణ మంత్రి సలహాదారు డాక్టర్ జీ సతీష్‌రెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల, కలామ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో 'భారతదేశ స్వావలంభన, దేశ యువత పాత్ర' అంశంపై శనివారం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. డాక్టర్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత మేథోసంపత్తి భారతీయుల సొంతమన్నారు. రానున్న కాలంలో ప్రపంచంలోనే అత్యంత నైపుణ్యం కలిగిన యువతలో 40 శాతం భారతీయులే ఉండనున్నారన్నారు. అబ్దుల్‌కలామ్ బాధ్యతలు చేపట్టిన సమయానికి ఒక్క క్షిపణిని కూడా స్వంతంగా తయారుచేసినదిలేదన్నారు. కానీ కలామ్ నేతత్వంలో ఒకే సారి ఐదు క్షిపణిలను సొంతంగా రూపొందించటమే కాకుండా అంతరిక్షంలో ప్రయోగించి భారతీయుల సత్తాను చాటిచెప్పారన్నారు. ప్రపంచంలో అత్యధిక శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆరేడు దేశాల్లో భారతదేశం ఒకటిగా ఉందన్నారు. కానీ కలామ్ ఆశయం భారతదేశమే అగ్రగామిగా ఉండాలని భావించారన్నారు. అది త్వరలోనే నెరవేరనుందన్నారు. ప్రపంచ దేశాల్లో ఏ సంస్థ విజయం సాధించినా అందులో భారతీయుల పాత్ర లేకుండా లేదన్నారు. యువత రానున్న కాలంలో మరిన్ని అద్భుతాలు సాధించనున్నారని వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు నరేష్ ఇండియన్ వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కన్వీనర్ డాక్టర్ జీ కష్ణవేణి తదితరులు ప్రసంగించారు.

కళ్యాణ మహోత్సవ పత్రికల ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం దామలూరు (కూడలి) శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి కూడలి తిరునాళ్ళకు హాజరు కావాలని కోరుతూ కూడలి తిరునాళ్ళ కమిటీ వారు శనివారం ప్రభుత్వ సామినేని ఉదయభానుకు ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈసంద ర్భంగా కళ్యాణ మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికలను సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకట కష్ణ ప్రసాద్ బాబు కు కూడా ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్, ఛైర్మన్ కనగాల వెంకటేశ్వరరావు, కొలకలూరి వెంకటేశ్వరరావు, చెరుకూరి రమేష్ పాల్గొన్నారు.

కాంపౌండ్‌వాల్ ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం హైవేకి పక్కన ఉన్నటువంటి ముస్లిం బరియల్ గ్రౌండ్ చుట్టూతా రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కాంపౌండ్‌వాల్‌ను పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. అలాగే కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మొహమ్మద్ ఇర్ఫాన్, ముస్లిం నాయకులు జిఎంసి భాషా, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 43వ డివిజన్ కార్పొరేటర్ బి. కోటి రెడ్డి పాల్గొన్నారు.

అమెజాన్ ఫ్రెస్ కిరాణా సరుకులపై ఆఫర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమెజాన్ ఫ్రెష్‌లో కిరాణా సరుకులపై ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు అమెజాన్ ప్రతినిధి రాజశేఖర్ కె. ఒక ప్రకటలనో తెలిపారు. ప్రైమ్ కస్టమర్ల కోసం కనీస ఆర్డర్ విలువ రు. 1200పై , రెగ్యులర్ అమెజాన్ కస్టమర్స్ కోసం కనీస ఆర్డర్ రు. 1500పై కొత్త కస్టమర్ల కోసం ఫ్లాట్ రు. 200 క్యాష్ బ్యాక్ కల్పిస్తున్నామని తెలిపారు. రు. 249లు పైగా అన్ని ఆర్డర్స్‌పై ప్రైమ్ కస్టమర్ ఉచితంగా డెలివరీ పొందే అవకాశం కల్పించినట్లు తెలియచేశారు. ఐసీఐసీఐ క్రెడిట్ అండ్ డెబిట్ కార్డుపై తక్షణమే 10 శాతం డిస్కౌంట్ పొందే అవకాశం ఉటుందని తెలిపారు.



విమలాభానును కలిసిన నంబూరి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఎన్టీఆర్ జిల్లాలో అతిపెద్ద పుణ్యక్షేత్రం అయిన విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తత్వ మండలి సభ్యుడుగా జగ్గయ్యపేట పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరి రవి నియమితులైన సందర్భంగా శనివారం ఉదయభాను స్వగహంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభానును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పింగళి నరసింహా రెడ్డి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గింజుపల్లి కష్ణ,సయ్యద్ నూరుద్దీన్,కమతం శ్రీను,మన్నే అప్పారావు,దరిసే వెంకటేశ్వరరావు,దరా నిఖిల్, సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మహిళా, యూత్ ఫెస్ట్‌లతో సందడి





మహిళా, యూత్ ఫెస్ట్‌లతో విజయవాడ నగరంలో సందడి వాతావరణం నెలకొంది. వేలాది మంది యువతీ యువకులు, మహిళలు, విద్యార్థినులు ఈ ఫెస్ట్‌ల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలు సందడిగా సాగాయి. ఈ సంబరాల్లో భాగంగా నిర్వహించిన, నిర్వహిస్తున్న క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వారిలోని క్రీడా సామర్థ్యాన్ని, సృజనాత్మకతను వెలికితీసేం దుకు నిర్వాహకులు ప్రయత్నించారు. ఇది మంచి ప్రయత్నం. మంచి పరిణామం.

యువత రోజురోజుకూ చెడు వ్యసనాలవైపు మళ్లుతూ వాటికి బానిసలుగా మారి పోతున్నారు. గంజాయి, మద్యం, జూదం వంటి వ్యసనాలవైపు వెళ్లకుండా యూత్ ఫెస్ట్ నిర్వహించడం ద్వారా ప్రయత్నించడం, అందులోనూ కబడ్డీ వంటి సాంప్రదాయ క్రీడాపోటీలు నిర్వహించడం అభినందనీయం. వేలాది మంది భాగస్వామ్యంతో వారిలో ఐక్యత, సక్యత వంటివి పెంపొందించేందుకు ఇటువంటివి దోహదం చేస్తాయి. అత్యంత అహ్లాదకర, ఉత్సాహ పూరిత వాతావరణంలో మహిళా ఫెస్ట్ ముగిసింది. యూత్ ఫెస్ట్ ఇంకా కొనసాగుతోంది. క్రీడా స్ఫూర్తితో యువకులు పోటీల్లో పాల్గొంటున్నారు. గెలుపోటములతో సంబంధంలేకుండా పాల్గొంటున్న క్రీడాకారులకు ఈ పోటీలు వారి శారీరక దారుఢ్యానికి, మానసిక వికాసానికి దోహదం చేస్తాయి.

మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు 'తరుణీ తరంగాలు' ఆధ్వర్యాన ఈనెల 8, 9 తేదీల్లో మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో 5వ మహిళా ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. దీనికి విద్యార్థినులు, యువతులు, మహిళల నుండే కాకుండా వృద్ధులైన మహిళల నుండి సైతం విశేష స్పందన లభించింది. వారు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలిరోజు చిత్రలేఖనం, వ్యాసరచన, కళారచన, కవితా రచన, ఏకపాత్రాభినయం, జానపద గీతాలాపన, దేశభక్తి గీతాలు, శాస్త్రీయ, జానపద నృత్యాలు వంటి అంశాల్లో సుమారుగా 700 మందికిపైగా పాల్గొన్నారు. వ్యాసరచనలో 'అమెరికా అమ్మాయి", కథా రచనలో "మహిళలు - సమాన అవకాశాలు' అంశంపై జరిగిన పోటీల్లో అందరూ తమ తమ ప్రతిభను చాటుకునేందుకు ప్రయత్నించారు. ఏకపాత్రాభినయం పోటీల్లో సంబంధించి ధనవంతుల ఇళ్లల్లో 'పనిమనిషి' పడే ఇబ్బందులను చూపిన తీరు ఆకట్టుకుంది. జానపద, శాస్త్రీయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఏడాది ప్రత్యేకంగా నిర్వహించిన 'మనసులో మాట'లో వివిధ కళాశాలల విద్యార్థినులు తమ హావభావాలను ప్రదర్శించారు. రెండో రోజు పాశ్చాత్య నృత్య పోటీలు అలరించారు. సమాజంలో వివిధ రుగ్మతలను ఎత్తి చూపుతూ ప్రదర్శించిన లఘునాటికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే 'బెస్ట్ ఫ్రం వేస్ట్' ఈవెంట్లో పాత వస్తువులు, పనికిరాని వస్తువులతో తయారుచేసిన చక్కని ఆకృతులు హైలెట్‌గా నిలిచాయి. వివిధ పండ్లు, కూరగాయలతో నిర్వహించిన ఫ్రూట్ కార్వింగ్‌లోనూ విద్యార్థినులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఓల్గా దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 ఏళ్లు గడచినా నేటికీ మహిళలు వివక్షను ఎదుర్కోవడాన్ని ఎత్తిచూపారు. మహిళల భాగస్వామ్యంతోనే దేశాభివృద్ధి సాధ్యమని నొక్కిచెప్పారు. దేశాభివృద్ధిలో మహిళలకు సమాన భాగస్వామ్యం కల్పించలేదని ఆవేదన చెందారు. మహిళా ఫెస్ట్‌లో అండర్ -19 అమెరికా క్రికెట్ జట్టు కెప్టెన్ కొడాలి గీతిక ప్రత్యేక ఆకర్షణగా, స్ఫూర్తిగా నిలిచారు. ముందు నుండీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, అందుకు నిత్యం శ్రమించాలని తన అనుభవాలను వివరించారు. పోలీస్ అధికారి విశాల్ గున్ని...సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు, యువతులు, విద్యార్థినులు ఎలా వ్యవహరించాలో పలు సూచనలు చేయడం సందర్భోచితంగా ఉంది. రెండు రోజులపాటు జరిగిన పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్స్‌గా సిద్ధార్థ లా కళాశాల విద్యార్థినులు నిలిచారు. అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థినుల కేరింతలు, మహిళల ఉత్సాహం నడుమ మహిళా ఫెస్ట్ ఘనంగా ముగిసింది.

వీక్షణం

అలాగే ఈనెల 6న ప్రారంభమైన యూత్‌ఫెస్ట్ ఉత్సాహంగా సాగుతోంది. 14వ తేదీ వరకూ తొమ్మిది రోజులపాటు జరిగే ఈ ఫెస్ట్‌లో భాగంగా యువకులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నారు. సింగ్‌నగర్ ఎంబి స్టేడియంలో క్రికెట్ పోటీలు, వాంబేకాలనీ ఇ-బ్లాక్‌లో షటిల్ డబుల్స్ పోటీలు, కృష్ణలంక ఎపిఎస్‌ఆర్‌ఎం స్కూల్‌లో కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నారు. 6న సింగ్‌నగర్ ఎంబి స్టేడియంలో యువజన సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముందుగా క్రికెట్ పోటీలను ప్రారంభించారు. 8న కృష్ణలంక ఎపిఎస్‌ఆర్‌ఎం స్కూల్‌లో ఫ్లడ్‌లైట్ల వెలుగుల్లో కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. అలాగే గవర్నరుపేట ఎంబి విజ్ఞాన కేంద్రంలో వెస్ట్రన్, ఫోక్ డాన్స్, బందగానం, కోలాటం జానపద నృత్యాలు పోటీలను కూడా నిర్వహించనున్నారు. 14న సాయంత్రం జరిగే ముగింపు కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేయనున్నారు.

- ఎం.బి.నాథన్